# ఆ జంట ఎంత ముచ్చటగా వుంది

## శివరాజు సుబ్బలక్ష్మి

**రాధ** పట్నం వచ్చి అప్పుడే పది రోజులైంది. ఇంతవరకూ ఒక్కసారి కూడా బైటపెట్టలేదు తన మనసులోని మాటని. పట్నం వచ్చేముందు ఎంతో మురిసిపోయింది. ఎక్కడ ఎక్కడ ఏమేమి వున్నాయో. అన్నీ వాళ్ళ వూరికి కొత్తగా వచ్చిన బ్యాంకి ఆఫీసరుగారి భార్య దగ్గర తెలుసుకుంది.

చార్ మినార్ దగ్గర రాళ్ళ గాజులు కొనుక్కోవాలి. అల్లాగే వూహల్లో అన్నీ అనుక్షణం చూసేసుకొంటూ ఈ వారం గడిపింది. కిష్టయ్య ప్రొద్దుటే వచ్చి తిరుగు ప్రయాణం ఏర్పాట్లకి చూడమని బావగారితో చెప్పటం విన్న రాధకి వళ్ళు మండిపోయింది.

అసలు తనని ఎందుకు ఇక్కడికి వంపినట్లు అనుకుని వళ్ళుకొపుక్కుంది. కొంచెము ఆగి వుక్కురోషంతో కంట తడి పెట్టుకుంది. ఆడబిడ్డ కూతురు తల్లిని పిలుచుకు వచ్చింది. ఏమయిందే నీకు? ఆ ఏడుపేమిటి? అంటూ పెద్దాడబిడ్డ శకుంతలమ్మ మందలించింది.

అవును. మీరు అంతా తలాహారితోటీ కలిసి వూరు చుట్టి వచ్చారు. ఒక్కరైనా నేను రాలేదు అని అన్నారా. అవునులెండి కట్టుకున్న వాడికి వుంటే మీ అందర్నీ పట్టుకు ఏడవడం ఎందుకు వస్తుందిలెండి. నిన్నకాక మొన్న పెళ్ళి అయిన మీ చిన్న తమ్ముడు అంటే మీ అందరికీ హడలే కనక. ఆ వసుంధరని వెంటేసుకు తిరుగుతున్నారు. అమాయకుడూ. గోవులాంటి మనిషీ కనక మీ పెద్ద తమ్ముణ్ణీ ఆయన కట్టుకున్నారు కనక నన్నూ వో పశువులా చూస్తున్నారు. నన్ను వంటింటికీ, వంట వాళ్ళకీ కాపలా పెట్టి మీ పన్లు పూర్తిచేసుకున్నారు. ఇహ వచ్చిన పని పూర్తి అయింది కనక తిరుగు ప్రయాణం కట్టిస్తారు. అసలు నేను రానని ఇంటి దగ్గరే గట్టిపట్టు పట్టి వుండాల్సింది. ఇప్పుడు అనుకొని ఏమి లాభం అంటూ గట్టిగా ఎగ వూపిరి పీల్చి, కళ్ళు వొత్తుకోవటం, చిన్నాడబిడ్డ పెనిమిటి సీతారామయ్య చూసి–చూడు రాధా నువ్వు ఈ వారం రోజులూ ఇంటిపన్లు అన్నీ చూసుకుంటూ ఎంతో హుందాగా అందర్నీ కనుక్కుంటూంటె నాకెంతో గౌరవం కలిగింది. ఇప్పుడు ఇలా చిన్న పిల్లలా బైట పడి కోపగించుకోవటం బాగాలేదు అని సర్ది చెప్పబోయాడు. అసలు వాళ్ళు వచ్చింది మూడో ఆడబిడ్డ జయమ్మ ఇంటి గృహ ప్రవేశానికి జయమ్మ అత్తారికి అందరికంటే కాస్త ఆర్థిక స్తోమత వుంది. వల్లెలో




వున్న పొలం అమ్మి పట్నంలో ఇల్లు కట్టాడు జయ భర్త రాఘవేంద్రం. ఆ గృహ ప్రవేశానికి అటు బంధువులూ, ఇటు బంధువులూ తారసపడ్డారు. అటు వేషు వాళ్ళు మూడో రోజుకే వెళ్ళిపోయారు.

మూతులు విరుచుకు కొందరూ, తిట్టుకుంటూ కొందరూ, మొత్తమ్మీద–అసంతృప్తిగానే వెళ్ళటం జరిగింది. కారణం మాత్రం జయమ్మ అత్తగారి మీద పెట్టేశారు అంతా. రాధమ్మని చూడండి నా బొందో అంటూ ఎల్లా చేస్తోందో అన్నదట. అంతే. అంతా తలో మాట ఆవిణ్ణి అనేసి, ఆవిణ్ణి ఏడిపించి మరీ వెళ్ళిపోయారు పాపం. అని మిగిలిపోయిన మరో బంధువు మాటల్ని పోగుచేసుకుంటూ విశదీకరించాడు. శకుంతలమ్మ వాతావరణాన్ని మార్చాలన్న ఇదితో ఇంతకీ మా రాధమ్మ శోకానికి కారణం ఏమిటటా? అంది వెటకారంగా. ఆ ఏదో కుర్ర తనం వూరు చూడలేదన్న దుగ్ధ కొద్దీ కంట తడి పెట్టి వుంటుంది. అని జయమ్మ అత్తగారు రాధ మీద జాలి పడింది.

అన్నయ్యా వచ్చాడుగా ఇద్దరికీ చెరో టిక్కెట్టు కొని, వూరును చుట్టుకు రమ్మనండి. అదే హాలీడే టిక్కెట్లు కొని ఇవ్వరా అని కొడుక్కు పురమాయించింది జయమ్మ. నన్ను మాత్రం వెళ్ళమంటే నేవెళ్ళను. మా స్కూలు తరపున క్రికెటు మాచి వుంది అంటూ గొణిగాడు బాబీ.

రాధ ఆ రాత్రికి తృప్తిగా నిద్ర



పోయింది. తెల్లవారి జామున లేచి తన కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఇంటిపనికి చాలా సాయంచేసి మూడేళ్ళ గోపిగాడిని లేపి స్నానం చేయించి హుషారుగా అటూ,ఇటూ తిరుగుతోంది. కిష్టయ్యకి పులకరం తగిలినట్టు వుంది. రాలేనంటూ ప్రొద్దుటే లేవగానే మూలుగు మొదలుపెట్టాడు.

రాధకి వళ్ళుమండింది. అసలు ఆ మనిషితో తనుకాబట్టి కాలక్షేపం చేస్తోంది. మరొకరు అయితే కాపరానికి నీళ్ళు వదులుకు పుట్టింటికి చేరి వుండే వాళ్ళు. ఒక అచ్చటా ముచ్చటా లేదు. ఎంత సేపూ తిండీ, పొలం. అది కాకపోతే గుడి మండపంలో పురాణం. నిత్య జీవితం గొడ్ల సావిట్లో గొడ్లకీ, ఇంటి పనుల్లో తనకీ భేదం కనపడదు. అయినా తను అతనికిచ్చే గౌరవంలో ఏనాడూ తక్కువ చెయ్యలేదు. ఆ మధ్య తన చెల్లెలికి మరిది వరసట అతను మరో దేశంలో చాలా పెద్ద వుద్యోగంలో వున్నాట్ట. తనని చూసి ఎంత ఆనంద పడ్డాడు. అసలు తన కళ్ళల్లాంటివి తను ఇంతవరకూ ఎవరికీ చూడలేదన్నాడు. మరోమాట అన్నాడు ఏమిటి అబ్బా అనుకొంటూ అద్దం ముందు పెట్టుకు ఆలోచిస్తోంది రాధ. బాబీ వెనక నించి పిలుస్తున్నాడు. అత్తయ్యా మావయ్య రాలేనంటున్నారు. నా ఫ్రుందు అత్తయ్యా మావయ్యా వూరు చూసేందుకు వెడుతున్నారు. నిన్ను వాళ్ళతో పంపమంటావా అని అడుగుతున్నాడు.

సరే నీ ఇష్టం అంది వెళ్ళాలన్న పట్టుదలతో. బాబీ రాధనీ, చంటాడినీ తీసుకువెళ్ళాడు. తనని వెళ్ళమనందుకు తల్లికి మనసులోనే దణ్ణం పెట్టుకున్నాడు బాబీ.

రాధకి బాబీ ఫ్రుండ్సు.చుట్టాలని చూడగానే ముందు ఇష్టం కలగలేదు బస్సు రావటంతో తన ఆలోచనకి స్వస్తిచెప్పి బస్సు ఎక్కారు. ఆవిడ ఎందుకో చాలా కోపిష్టిలా వుంది. అతను మంచివాడే పాపం పిల్లాడిని ఎత్తుకోవాలని అస్తమానం వాడిని పలకరిస్తూనే వున్నాడు. ఆవిడ కళ్ళతో వద్దని బెదిరిస్తోంది అయినా వాడు తనని వదిలి కొత్తవాళ్ళ దగ్గరకి వెళ్ళాడు. మధ్యాహ్నంవరకూ ప్రయాణం అంతకష్టం అనిపించలేదు. జూలో పిల్లాడిని ఎత్తుకు తిరగటానికి కష్టంగా వుంది. ఆవిడ ఆయన్ని, తనని చూడకుండా వుండేటందుకు అనిపించేలా అడ్డంగా నిల్చుని ఆయన్ని మరో పక్కకి తీసుకు వెళ్ళాలని మీరూ మీ అబ్బాయి ఇక్కడ కూర్చోండి మేము మళ్ళీ ఇక్కడికి వచ్చి మిమ్మల్ని తీసుకువెడతాము అంది ఆవిడ విసుగ్గా. రాధకి ఆ సలహా బాగానే వున్నట్టు తోచినా మళ్ళీ తనూ వాళ్ళూ కలవకపోతే ప్రమాదం .ఇంటికి వెళ్ళడం కష్టం అవచ్చు అన్న భయంతో కూర్చోను మీతోటే వస్తానని వెంబడించింది రాధ. ఈసారి ఆయన ఆవిడని లెక్కచెయ్యకుండా పిల్లాడిని తీసుకు ఎత్తుకుని ముందుకు నడుస్తూ కోతుల గుంపుని చూస్తున్నారు.

ఆవిడ పళ్ళు కొరుక్కుంటూ చెప్పు ఈడ్చుకుంటూ దూరంగా నడుస్తోంది. రాధకి బోనులో వున్న సింహాన్ని చూస్తే ఎందుకో జాలేసింది. స్వేచ్ఛగా తిరిగే వాటిని బంధించి. ఈ విధంగా వినోదం కోసం ప్రజలకి చూపటం బాగానే వున్నా వాటికి బాధేగా? అవి వుండే చోటులో వాటిని వదిలి, దూరంనించి మనల్ని చూసేటట్టు చేస్తే బాగుండును అనుకుంది. అలాంటిది మలబారులో వుందిట. అనుకుంటూ ముందుకు నడుస్తూంటే, పిల్లాడి ఏడుపు వినిపించి వెనక్కి తిరిగింది. ఆవిడ వాడి బుగ్గపట్టుకు వదలటంలేదు. వాడు గిలగిల్లాడుతున్నాడు. తను వెనక్కి వచ్చి వాడిని తీసుకొంది. చూడండీ మీ పిల్లాడిని ఎత్తుకునేందుకు కాదు మేము జూకి వస్తా అంటూ మొహం కందగడ్డలా చేసుకుంది. ఆయన ఆవిణ్ణి సముదాయిద్దామని ప్రయత్నం చేస్తున్నాడు కానీ, ఆవిడ అడ్డంపడి

చాల్లెండి మీరు వూరుకోండి. ఆవిడగారు వయ్యారాలు వలకబోస్తూ వచ్చే పోయే వాళ్ళకి బ్యూటీ ప్రదర్శన ఇస్తూంటె మీరేమో ఈ దయ్యంగాడిని మొయ్యటం నాకేం నచ్చలేదు. ఇంక వాడిని ఎత్తుకోనంటే నేను ముందుకు నడుస్తా. లేకపోతే ఇక్కడనించి ఇటే ఇంటి మొహంపడతానంటూ నసుగుతోంది.

పాపం ఆయన చాలా ఇబ్బంది పడుతూ జాలిగా చంటాడికేసి చూస్తున్నాడు. మరో కుటుంబం మాతో మాటలు కలిపి మా ఇబ్బందిని కొంత పంచుకుంది. ఆ గుంపులో ఓ అమ్మాయి చాలా చిన్న జాకెట్టు వేసుకుంది. అది జాకెట్టు అనే కంటె బాడీ అంటేనే బాగుంటుంది. బొడ్డు కిందకి చీర కట్టింది. చాలా ఎత్తు మడమలు వున్న జోళ్ళు తొడుక్కుంది.

జుట్టు కత్తిరించి వుంది. ఆడా, మగా మధ్యగా వుంది. తల దువ్విన తీరు. ఎరుపు రంగు పెదాలకి, గోళ్ళకి పులుముకుంది. ఆవిడ మాటల చొరవతో మాతో వచ్చిన దంపతుల మధ్య పెద్ద ఘర్షణ పెరిగింది. అదృష్టంకొద్దీ, కొత్త చెలాకీ అమ్మాయికి తెలుగు రాదు. ఐస్‌క్రీమ్ వాడికి ఆర్డరు ఇచ్చేసింది కొత్త గుంపులో ఆవిడ. అందరూ తలోటీ తీసుకుని తినేశాము. డబ్బు ఎవరు ఇవ్వాలి? మీకూ మీ పిల్లాడికి మీరు ఇచ్చుకోండి, మా ఇద్దరికి మేము ఇచ్చుకుంటాము. ఆ గుంపుకి వాళ్ళే ఇచ్చుకుంటారని ఆవిడ చెప్పినా కొత్త గుంపు ఐస్‌క్రీమ్ తింటూ నడుస్తున్నట్టు దూరంగా వెళ్ళిపోయారు. ఆ నాగరిక సుందరి వయ్యారంగా సారీ చెపుతూ ఆయనచేత మొత్తం వాళ్ళ గుంపుకి డబ్బు ఇప్పించింది.

అది చూసి మాతో వచ్చిన దంపతుల్లో తుఫాను ప్రమాదస్థాయికి వెళ్ళింది. ఆయనపై కంకరరాయి విసిరి గాయపరచి, తను ఫిట్ వచ్చి కిందపడిపోయింది. ఆయన నుదుటికి కట్టిన బొప్పిని చేత్తో రుద్దుకుంటూ, ఇదే వరస అండీ జీవితం అంటే విసుగు పుడుతోంది. ఎవరితో మాట్లాడ కూడదు. ఎవరూ ఇంటికి రాకూడదు, విసిగేసినప్పుడు సంసారం వదిలి సన్యాసుల్లో కలిసిపోదాము అనిపిస్తుంది. ఆవిడకి ఆస్తితో వచ్చానన్న గర్వం. నాకు నా స్వశక్తితో పైకి వచ్చానన్న తృప్తి. ఈ రెండింటికీ ఎక్కడా పొంతన కుదరక త్రిశంకుస్వర్గంలా వుండి పోయాము. వీటికి తోడు ఆవిడ రూపం మారి శరీరం పెరిగిపోయింది. నేనేమో మరీ సన్నపడి ఆవిడ రూపాన్ని రెండింతలుగా కనపడేట్లు చేస్తున్నానని కసిని పెంచుకుంటోంది. వీటికి తోడు అసూయ. సృష్టిలో వున్న ప్రతి స్త్రీ చెడ్డదే తప్ప మంచిది వుండదు, అన్న అభిప్రాయాన్ని బుర్రలో సీలు చేసేసుకుంది. ఒకవేళ ఆ రోజుకు కొత్త ఆడది కనపడకపోతే వాలుపోస్టర్పుమీద ఎవరు వుంటే వాళ్ళు తిన్నగా నా దగ్గరికి చేరిపోయినట్టు సతాయించి, సతాయించి యిదే విధంగా పడి రభసచేస్తుంది. అంతలో ఆవిడ కదిలి మెల్లిగా కళ్ళు తెరచి, దీన్ని ఎందుకు వెంటేసుకొచ్చామండీ అంటూ వికృతంగా మొహం పెట్టి ఏడుపు మొదలుపెట్టింది. రాధకి ఆ మాట తనని అంటోందని బాధేసి, మా బాబీగాడి స్నేహితుడికి చుట్టమంటే వచ్చా. ఈ రకం గంప గయ్యాళి అంటే నేను చస్తే వచ్చే దాన్ని కాదు. అయినా అంత మంచి మనిషికి ఈవిడని అంటకట్టిన దేముడ్నే అనాలి, అంటూ దూరంగా వెళ్ళి వో రాయి మీద కూర్చుంది. దూరంగా చింతచెట్టూ వేపచెట్టూ గాలికి వూగుతూ జుట్టు విరబోసుకున్న ఆడవాళ్ళ గుంపులా సంధ్య వెలుగులో మెరుస్తూ మరో పక్క చీకటి ఛాయలని కప్పుకోబోతున్న వృద్ధుడిలా ముడుచుకుని కూర్చున్న రూపంలా వూహిస్తున్న రాధని అతను 'ఏమిటీ దీర్ఘంగా ఆలోచిస్తున్నారు అంటూ పలకరించి మరో రాయిపైన కూర్చుని పసివాడిని దగ్గరకి పిలిచాడు. అమ్మో ఆవిడ వచ్చేస్తోంది. వాడిని ఏంచేసేస్తుందో అంటూ రాధ అతని వళ్ళోంచి పిల్లాడిని తీసుకోబోయి తూలి అతనిపైన పడి లేచి నిల్చుంది. పడకుండా పట్టుకొన్న అతని స్పర్శలోని ఆత్మీయత ఎప్పటిదో ఈ అనుబంధము అనిపించి అతనికేసి చూసింది. ఆవిడని సాయంకాలపు ఎండలో చూస్తూంటె మరీ భయమేసింది రాధకి. జుట్టుముడి వూడి రాక్షసిలా కనపడుతోంది. అమ్మా బూచి అనే పిల్లాడిదీ, తనదీ వకే వూహ కావటంతో రాధ నవ్వుకుంది.

అతను క్షమించమని దీనంగా మొహం పెట్టాడు. ఎందుకు క్షమించాలో, ఎందుకు అడుగుతున్నాడో అర్థం కాలేదు. ఆవిడ మొహం మరీ వికృతంగా పెటి, ఇంక వూరు చూసింది చాలు కానీ, ఇహ ఇంటికిచేర్చండిసుఖంగా వూరుచూడకుండా ఈ పీడ వొహటి తగిలింది మనకి, అని ఆవిడ మనసులోని మాట బైటపెట్టింది.

రాధకి తనని చాలా చిన్నచూపు చూస్తోంది ఆవిడనిపించింది. ఈవిడ భర్తని వూళ్ళో ఆడవాళ్ళు అంతా వెంబడించటం తప్ప, మరో పనిలేదన్నట్లు ఆవిడ వూహ కాబోలు. అతని అమాయకత్వం చూసి వూరుకుంది. లేకపోతే ఆవిడని ఏకి, దులిపి పెట్టేదాన్ని అనుకుంది రాధ.



## నో కామెంట్

ప్రజాస్వామ్య త్యాగ ప్రదర్శన కోసం
ఉత్తుత్తి రాజీనామా చేసిన రాజకీయ నాయకుడిలా
కలం కిందపడేసి గప్‌చిప్‌గా కూచున్నాను.
పాపం నిజమనుకుని పరుగెత్తుకుంటూ వచ్చింది కవిత్వం
ఉపసంహరించుకో మంటుంది
కాళ్ళూ గడ్డాలూ పట్టుకుంటుంది
ప్రజలే తనను పంపించారని ఒట్టు పెట్టుకుంటుంది.
దానికి నోట మాట పెగలడం లేదు
నాకేమో నవ్వాగడం లేదు

నామమాత్రపు హామీలతో ఆమరణ నిరాహార దీక్ష విరమించిన
స్టంటు మాస్టరు రాజకీయ నాయకుడిలా
ప్రజల ఒత్తిడికి తల ఒగ్గాను
మళ్ళీ అందిచ్చిన ఒక గ్లాసు నిమ్మకాయ నీళ్ళు తాగాను
అమృత భాండం అవతలి పళ్ళెంలో పెట్టి
ఇటు వైపు అక్షరాల ముద్దలుపెట్టి మొగ్గుగా తులతూగాను
నెగ్గాను పరుగు పందెంలో

'నో కామెంట్' అని నోరెత్తకుండా చెప్పాను వార్తలడిగిన విలేఖరితో
మళ్ళీ కవిత్వం రాస్తారా (మా ప్రాణాలు తీయడానికి) అంటే
మీరు రాయదలుచుకున్నది రాసుకో పొండన్నాను
ఏదైనా కావ్యం రాస్తారా అంటే ప్రజల కోర్కె నెరవేరుతుందన్నాను
వచన కవిత్వం వర్ధిల్లుతుందా అంటే
ముక్కుమీద వేలేసుకుని ఫక్కుమని నవ్వాను
మీ కవితలమీద మీ అభిప్రాయం ఏమిటంటే
పండ్లు పటపట కొరికి కండ్లెర్ర జేశాను.
విసుగుతో గుడ్‌బై కొట్టి వెళ్ళిపోయాడు విలేఖరి.

—కుందుర్తి

జూలో జంతువుల రకాలకంటే మనుష్యుల ఆకారాలే ఎక్కువ వ్యత్యాసంగా కనపడుతోంది రాధకి. పూరంతా చూడాలన్న కోరికతో బయలుదేరింది తను. చూసింది ఏమివుంది. ఈ జూ, చార్మినారు అంతేగా అనుకుంది. మరొహ ఆవిడ వయస్సుమళ్ళినా, మళ్ళనట్టు అలంకరించుకున్న కొంతమందితో కలిసినడుస్తూ ఆగి, నిన్ను ఎక్కడో చూసినట్లు వుందే అంటూ కళ్ళజోడుని కిందకి, పైకి జరుపుకుంటూ రాధని అడిగింది. ఏమో అన్నట్టు రాధ నవ్వి వూరుకుంది. పక్కనున్న అమ్మాయి. ఏదో సినిమాలో వేసిన అమ్మాయిలా వున్నారండీ మీరు. ఆ పేరు గుర్తుకి రావటం లేదు అంది రాధకేసి రెప్పవాల్చకుండా చూస్తూ. ఆయన మీ వారా? అని మళ్ళీ గుక్క తిప్పుకోకుండా ప్రశ్న. ఈసారి ఆవిడ పూనకం వచ్చినట్టు వాళ్ళమీద విరుచుకుపడింది. మీరు పిచ్చి ఆస్పత్రి అనుకుని జూకి వచ్చినట్టున్నారు. లేకపోతే చెట్టంత మనిషిని నేను ఇక్కడ వుండగా మా ఆయన్ని పట్టుకుని ఆవిడ భర్తా అని అడుగుతారా? ఈయన రూపం చూసి మోసపోయేగా. మా తండ్రిగారు లక్షలకి వారసుణ్ణి చేసుకున్నారు అని గర్వంగా చెపుతూ రొప్పుతోంది. అల్లాగా పాపం, తెలీక అన్నాను అంటూనే, ఈడు జోడు ఎంత ముచ్చటగా వున్నారో అనిపించింది. మిరు చెప్పకపోతే మీ అబ్బాయా అని అడిగేదాన్ని. నాది వెధవ నోరు వూరుకోదు అని లెంప లేసుకుంటూ హవాయి జోడు ఈడ్చుకుంటూ నడుస్తూ వెళ్ళిపోయింది. కాస్సేపు నిశ్శబ్దంగా గడిచింది. మళ్ళీ నడక మొదలైన దగ్గరనించీ బాబు నడవనని మొరాయిస్తూ ఏడుపు మొదలు పెట్టాడు. ఈసారి అతను చనువుగా నా చేతిలోంచి బాబుని తీసుకుని ఎత్తుకు ముందు నడుస్తూ వెడుతున్నాడు. ఆవిడ విసుక్కుంటూ దూరంగా నడుస్తోంది. బయటి గేటు దగ్గరకి చేరేసరికి గాలి, దుమ్ము వొచ్చింది. నల్లమబ్బులు కమ్ముకుంటున్నాయి బస్సు కోసం ఎందుకులే ఆటోలో పోదాం అంది ఆవిడ. మరి ఆవిడో అన్నట్టు చూశాడు అతను. బస్సు నెంబరు చెప్పండి వెడుతుంది, అని శాసనంలా గట్టిగా అంది. ఇంతలో బస్సు రావటం అంతా ఎక్కడం, ఆవిడని సీటులో కూర్చోపెట్టి, పిల్లాడిని ఎత్తుకుని అతను నిల్చున్నాడు. అతనికి ప్రక్కన నిల్చునేందుకు భయం వేసినా నిల్చోడం తప్పలేదు. ఇతనికిదూరంగా జరుగుదామనుకుంటే మరో మనిషి తనని రాసుకుంటూ దగ్గరకి జరుగుతున్నాడు. అది చూసిన అతను తన ముందుకు నన్ను జరిపాడు. మాకు దూరంగా నిల్చున్నావిడ మీ అబ్బాయా అని మాట మొదలుపెట్టింది. మీ వారికి ఏం పని అడిగింది. మీ ఇల్లు ఎక్కడ అంది? వాళ్ళిల్లు చెప్పింది. మీ అబ్బాయిని తీసుకుని మీ ముగ్గురూ రండి అంది. రాధకి మాట మార్చాలని మీరు ఎక్కడికి వెళ్ళాలి అని అడిగింది. మరెవరో పలకరిస్తే వాళ్ళ మాటల్లో కలిసిపోయింది ఆవిడ, బస్సు కదిలికలో తూలుతూ పడుతూ అతన్ని చాలాసార్లు తాకడంవల్లేమో చాలా సన్నిహితుడిలా అనిపిస్తోంది. ఎన్నో ఏళ్ల ఒక్క ఇంట్లోనే వున్నా ఇద్దరి మధ్యా ఎంతో దూరం. ఆ దూరం ఎవరూ దగ్గర చెయ్యలేరు. ఏమో. కొందరిని కొన్ని

క్షణాల్లో తన మనిషే అన్న అభిమానం ఏర్పడుతుందందుకే. ఇప్పుడు రాధకి అదే అనుభూతి కలిగింది.తనూ కిష్టయ్యా పదేళ్ళ నించీ, ఒకే ఇంటిలో వుంటూ వక్కసారి కూడా మాటామాటా అనుకోక పోయినా సన్నిహితంగా తను వెళ్ళలేక పోయింది. ఈ మాట బయటకి తను ఈనాడు కాదు ఏనాడూ అనలేదు బయటకి. బస్సు ఆగింది. తనూ, వాళ్ళూ దిగాల్సిన చోటు వచ్చేసింది. బస్సు దిగి కొద్ది దూరం నడవాలి. ఆవిడ మారాం చేస్తోంది. ముందు వాళ్ళ ఇంటికి వెళ్ళాలని. అతను మా సందు మొదట్లోనిలబడిమరివుంటాను ఇంకా ఆవిడ మాట కాదంటే ఈ రాత్రికి నిద్రపోయే యోగం వుండదు. మళ్ళీ కలుస్తామో కలవక పోవచ్చో అంటూ నసిగి ఏదో చెప్పదలచు కొన్నది పోలేదు వుంది అన్న భావం కళ్ళలోంచి తొంగి చూసినట్లు అనిపించింది. వస్తానని వెనక్కి తిరిగాడు. తనూపిల్లాడూ ముందుకు నడుస్తూంటె వెనకనించి మీ వారేరీ. మీరు వక్కరే వెళుతున్నారేమిటి? ఇదే మా ఇల్లుఅంటూ బస్సులో మాట్లాడిన ఆవిడ పట్టుకుంది. వస్తానంటూ రాధ ముందు వెళ్ళిపోయింది. ఇంటికి చేరేసరికి ఒక్కొక్కరే వూరంతా అంతాచూశావాఅనేప్రశ్న అందరికీ ఒకటే సమాధానం. ఆ చూశాను బా. ఎందుకో వెళ్ళేటప్పుడు వున్న వుత్సాహం మూర్తత్వం రాధలో ఇప్పుడు కనపడలేదు కిష్టయ్యకి. ఎప్పుడు మన ప్రయాణం అంది రాధ.మరోనాలుగురోజులు వుండివెళ్ళండి అంది జయమ్మ. రాధ వద్దు అన్నట్టు కళ్ళతో సైగ చేసింది కిష్టయ్యకి. రేపు ప్రొద్దుట బస్సుకి టిక్కెట్లు తీసుకొ మననంటూ నసిగాడు కిష్టయ్య.

రాధకి ఆ రాత్రి అతను చాలా సన్నిహితంగా చూస్తూ బస్సులో ఇంకా దగ్గరగా నిల్చుని, తన కొడుకుని ఎత్తుకుని, తన నడుంపై చెయ్యేసి ఆప్యాయంగా నిమురుతున్నట్టు కలవచ్చి మెల్లగా కళ్ళు తెరచి యదార్థం కాదని తెలుసుకొని, మూలుగుతూ వత్తిగిలి పడుకోవటం జయ అత్తగారు విని పాపం పసివాడిని ఎత్తుకు పగలంతా తిరిగి తిరిగి వచ్చిందాయె. మూలుగుతోంది అంటూనే గుట్టు పెట్టేసింది.

రాధకి తన జీవితంలో ఎన్నో ఏళ్ళు ఎందరినో కలుస్తూ పరిహాసం చేస్తూ. ఎంతో సన్నిహితంగా కొందరితో గడిపినా వాళ్ళపైన ఇష్టంకాని, మళ్ళీ కలవాలన్న కోరికకానీ కలగలేదు. కానీ ఈ రోజు జరిగి, మరో రోజుకి ప్రాధాన్యత నిచ్చినట్టు తనజీవితంలోకి అతను తొంగి చూసి తనకి దగ్గర కావాలన్న తపన అతని పెద్ద కళ్ళల్లోంచి వురుకులెడుతూ తన కళ్ళని తాకి సిగ్గుతో నేలపైన పడినట్టు వూహించుకు సిగ్గుపడింది రాధ.

అమ్మా అత్తయ్యా తనలోతనే నవ్వేసుకుంటోందే అన్న జయమ్మ కూతురి మాటకి శకుంతల పరిగెట్టినంత హడవిడిగా వచ్చేసి ఏమిటి విశేషం అంటూ రాధకేసి చూసింది.


రాధ తన వూహల్లోంచి తేరుకుని అబ్బే ఏం లేదు నిన్న బాబీ నన్ను అప్పచెప్పాడే ఆ దంపతులు గుర్తుకి వచ్చారు. ఆవిడ ఎంతలావు వుందను కున్నారు అంటూ నవ్వేస్తోంది. ఇంతలో ఆవిడని తీసుకునిబాబీ వచ్చాడు.అత్తయ్యా నువ్వు ఇంట్లోనే వున్నావంటే నమ్మకుండా నన్ను తిడుతోంది ఈవిడ. అందుకనే తీసుకొచ్చానన్నాడు హాయిగా వూపిరితీస్తూ.

భలేవారే, నా మీద మీ కెందుకు అంత అపనమ్మకం కలిగింది అంటూ రాధ ఆవలిస్తూ చిటికేసింది. ఆయనేమో సినిమాహాలు దగ్గర ఆడమనిషితో మాట్లాడుతున్నారని మా ఇంటికొచ్చిన చుట్టపాయన చెప్పాడు.

అది నిజమనుకున్నానంటూ విసుక్కుంటూ అంత లావు శరీరాన్ని సునాయాసంగా, గుద్రంగా తిప్పుకుంటూ ముందుకు నడిచింది.

శకుంతలమ్మముక్కుమీదవేలువేసుకుని ఆశ్చర్యంగా పాపం ఈ ఏనుగుగున్నకి భర్తమీద నమ్మకం లేనట్టుంది. అందుకే అతన్ని వెతుక్కుంటూ ఇంత దూరం వచ్చింది.అంటూ ఆవిడఆకారాన్ని వర్ణిస్తూ కాలక్షేపానికి నవ్వుకున్నారు. బాబీగాడు మరో కొంతసేపటికి వగర్చుకుంటూ పరుగెత్తుకు వచ్చి అత్తయ్యా ఇందాకటి ఆవిడలేరూ మన పక్కింటికి వెనక ఇంట్లో వున్న సూర్యకాంతమ్మ గారితో కుస్తీ పడుతోంది. ఆవిడ ఎదురు తిరిగింది. మరి ఏం జరుగుతుందో అంటున్నాడు. రాధ పెరటి గోడ దగ్గరవున్న గట్టెక్కి తొంగి చూసింది. తనకిబస్సులో కనపడి మాయమై మళ్ళా సందులో కలిసిన ఆవిడే ఈవిడ. ఆ పక్కన రాజ్యం పోయిన రాజుగారిలా అతను తలవంచుకుని నేలకేసి చూస్తూ నిల్చున్నాడు. ఆవిడ రెచ్చిపోయి మాట్లాడుతోంది, అవతల ఆవిడ అంత కంటే గట్టిగా సమాధానం ఇస్తోంది.

నీకు సిగ్గులేదా అంటోంది ఆవిడ. ఆ పని నువ్వు చెయ్యాలి, అర్హతలేని నువ్వు అంత అందమైన ఆ మనిషిని ఎందుకు కట్టుకున్నావు? అందుకే జాలేసింది. అతని ఆవేదన పంచుకోవాలన్న దయతో అతన్ని సినిమాలో పక్కన కూర్చోపెట్టుకున్నా నువ్వు వూరుకోవుగా. అక్కడికీఎగవడ్డావు-నిన్ను తప్పించుకుని



## స్మరణ

ఆంగ్లమూలం : స్టెఫ్ని రోడెవ్
అనువాదం : విడదవోలు మాలతి

అతి సున్నితమైన ధూళి తెరల్లోంచి
నా జీవితంలో మిగిలి ఉన్న
నీ స్మృతి చిహ్నాలు
నా హృదయంలో మెదుల్తున్నాయి.

లీలగా హేమంతం
గతించిన కాలం. గత హాసాలు.
ఆ నాటి ఖేదనలు.
కాలాన్నధిగమించిన
కొన్ని క్షణాల చిరుపొత్తం
అనంతమైన నా భవిష్యత్ రూపంగా
ఆ రాత్రి నాతో అన్నావు :
"రా!
చాలాకాలం తరవాత
చివరిసారిగా
నా చేయి పుచ్చుకో
ఇది గుర్తుంచుకో
నా వేపు పరీక్షగా చూడు
రేపు నేనుండను మరి."
"మరి మళ్ళీ నిన్ను చూస్తానా?"
నా ఒకే ఒక సందేహం:
నువ్వు మాటిచ్చావు
"మళ్ళీ వస్తాన"ని
"ఓపిగ్గా ఉండాల"ని
"వర్తమానం అతి నాజూగ్గా
భవిష్యత్‌లోకి జారిపోతుంది
అంతట్లోకి భూతకాలంగా మారిపోతుంది.
నా వదనం రూపులేని జ్ఞాపకంగా
నీ హృదయంలో మిగిలిపోయే రోజొస్తుంది
నా మాట తీసిపారేయకు
నన్ను మరిచిపోకు
మళ్ళీ కలుస్తాం మనం." అని.
నీ చేయి పుచ్చుకు
విన్నాను నిశ్శబ్దంగా నీ మాట
ప్రేమే నువ్వై
నా హృదయం స్పృశించావు
ఈ తీరంలో నీ కోసం ఎదురుచూస్తున్నాను
ఈ సమయంలో నిన్ను స్మరిస్తున్నాను.

ఇల్లుచేరి విశ్రాంతిగా కబుర్లు చెప్పు కొంటుంటే ప్రళయంలా వురుముతూ వచ్చేశావు. ఇంకేమి వుంది. తీసుకెళ్ళు. వెళ్ళేముందు ఒక్క మాట వినిపో. నువ్వు పెట్టెలో పెట్టేకొద్దీ నీ భర్త నీక్కాదు. అందుకే ఎరగనట్లు వూరుకో నీ చుట్టూ తిరుగుతాడు. పాపం విన్న ఆ అమ్మాయితో ఆ పక్కగా నిల్చుంటే ఎంత ముచ్చటగా వుంది. అలా వుండాలి జంట అనిపించింది. మీరు ఇద్దరూ ఏమవుతారని అడగాలని పించింది. కానీ సభ్యత అడ్డువచ్చి అడగలేకపోయాను. అదే ఇకన్ని అడిగి తెలుసుకుంటూంటె వచ్చి పడ్డారు మీరు అని మూతివిరుస్తూ– మీకు విముక్తి లేదు. ఇంతే అంటూ విస విసా లోపలికి నడిచింది ఆవిడ. ఆయన్ని తీసుకుని గేటుదాటింది. రాధ ప్రయాణం కోసం సద్దుకుందామని వెనక్కి తిరిగినా ఆవిడ మాటలు చెవుల్లోంచి బైటకి పోవటం లేదు. ఆ జంట చూడ ముచ్చటగా వుంది.

ప్రయాణం కట్టాలి. అతను అక్కడికి ఒంటరిగా రావాలి. అతని కోసం తను ఎన్నాళ్ళయినా ఎదురు చూడగలదు.

కానీ అల్లాంటి కలయిక జరగదు. జరగాలని లేదు. కాని తన వూహలు తన్నే మోసగించి ఎక్కడికో. ఆ అనుభూతిలో ఆనందం వుందనే వూహల్ని విదిలించుకుని రాధ హుందాగా నిజ జీవితంతో సమాధానపడి కిష్టయ్య తో పల్లెకి తొందరగా వెళ్ళేందుకు హడావిడి పడుతోంది. అతను పాపం. ఆవిడకి పాపం అనాలనిపించలేదు. అంతే కావాలి ఏమే తన కెందుకు అని మనస్సుని సమాధాన పరచుకుని ఇల్లుచేరింది.

రాధ జీవితానికి పెద్ద మార్పులులేవు. ప్రవాహం కాదు. లోతులేని ఏటి పాయలాంటి జీవితం. ప్రకృతి శోభలో ఏటి వొడ్డున హాయిగా వున్న పెద్ద అరుగుల పెంకుటి ఇల్లే అయినా వారి జీవితంలో ఆ అందాన్ని మననం చేసుకుని సూర్యోదయాన్ని చూసి మురవాలన్న తలంపు ఆ దంపతులకు కలగలేదు ఏనాడూ. కిష్టయ్యకి బస్తాల్లోని వడ్లంటే ఇష్టం. పెరట్లోని పూలనిగమనించడు. అంతే కాలంతో కలిసి తిరిగే గాదెల్లాంటి జీవితాలకు కూడా కమ్మటి కథలు కలలుగా రావాలి. రాధకి అదే ఆనందం. అంతే అనుకుంటుంది. అదే తృప్తి. ●